శ్రీమత్పరదేవతాయైనమః.

# కాలము.

---

చ. తిరముగ నే జగజ్జననిదివ్యపదంబు నెడంగదంతు నే
నిరతము భక్తిఁ దజ్జనని నిత్యశుభప్రదసత్కటాక్షశాం
కరికిరుణన్ సహాయమొసఁగన్ గృతినేతగ నిన్నొనర్చి నే
విరచనసేయు నీ సుకృతివిశ్వనుతింగనుఁగాత కాలమా. 1

మ. అరయన్ నీకును నాకు లోకులకుఁ బూజ్యంబైన శ్రీవేంకటే
శ్వరపాదాంబుజమున్ మదిందలఁచి శశ్వత్కీర్తినాశించి నే
విరచింపం దొరఁకొంటి నీ కృతిని నీవిఖ్యాతి హెచ్చించుచున్
సరసంబియ్యది నీని సందుకొని తోషంబందుమా కా. 2

మ. సకలాచేతనచేతనప్రతతి సచ్ఛ్రాకృతి శాసించు నీ
వకలంకంబుగ నే పనిన్ సలుపలేవంచందు రా నట్టిచో
నికఁగొంచెపుజ్ఞుఁడనా వొనర్చు కృతిలో నెన్నేని దోషంబులుం
డెనపో వృష్ణ మటేమి ప్రాజ్ఞులు ననున్ మన్నింపరే కా. 3

చ. నృపతుల మెచ్చుచుం గృతుల నిచ్చుచునుండుదు రెత్కవీంద్రు
లా నృపతులు మెచ్చకో లెలుఁగ రెట్టులొ మెచ్చిన నిచ్చునద్దిరాం
చెపుభృతి. నీన్ గృతిన్ వినుతిచేసి భవత్కృపఁ గన్న బోధరా
ధిపతులు కాఁగలారనుమతిన్ గృతినిచ్చుచునుంటిఁ గా. 4

ఉ. నీమహిమంబు నీసుగుణనిస్తులశక్తులు నీదు దుర్గుణ
స్తోమము నీదులోపములు తోడనె నీదుమహోన్నతస్థితిన్
నేమొఁగ మోహకీకృతి గణింతును దప్పుగ నెంచఁబోకు మీ
నేమము సేత యెందులకొ నీకు నెఱుంగఁగరాదె? కాలమా. 5

ఉ. జంకవు బ్రహ్మకైనఁ, గొనసాగవు నీయెడ స్తోత్రపాఠముల్;
మంకులలెక్కఁబెట్ట; వవమానము మానముఁ జూడఁబోవు; ని
శ్శంకఁ దలంచినంతపని సల్పియె తీరుదు; విట్టినీకు వి
ద్యాంకులు మెచ్చి ధీరబిరుదాంకము నీయఁగరాదె కా. 18

ఉ. మంచిని జెట్టగాఁ జెడుగు మంచిగ నేటికిఁ గ్రిందుమీఁదుగాఁ
వించుచు నుందు వెప్పుడు ప్రశస్థలి నున్న దియున్న యట్లుగా
నుంచవు వేడ్కకైన; నిటులొప్పును దప్పుగఁ దప్పు నొప్పుగాఁ
జంచలబుద్ధివౌక తనసల్పెదవో? అటుకాదో? కాలమా.

శా. ఆకాశంబునఁ గట్టనేర్తువు గిహర్మ్యంబుఁ బందువంధ్యాసుతుల్
వీఁకన్ గోపురముం ప నేర్చెదవు, ''రండీయీనభఃపుష్పముల్
ఈకుం దేటి విషాణముల్ దొరకె నింకెచ్చోటు''నన్ నవ్వకుం
డై కేరన్; బొనరింపనీకొకఁ డసాధ్యంబుండునా కాలమా.

ఉ. లేవు పదంబు లక్షులును లేవు శ్రవోద్వయి కానరాదయే
త్రోవను గన్బగోళము యెదో వదనమ్మెటుఁగంగరాం దహా
నీవు చనన్ గనన్ వినఁగ నేర్తువు లోకము ద్రింగ నేర్తువౌ
రా వినరాదెటన్ గనఁగ రాదిటువంటి మహత్తు కాలమా.21

ఉ. సాగరము ల్వడిన్ దుమికి సద్యశముం గడియింపవచ్చు, బా
హాగరిమన్ హరుం జులకనాడఁగ నచ్చు, విషాహిశయ్యగా
భోగములందవచ్చుఁ గడుఁ బూజ్యతఁ గాంచగవచ్చుఁ గాని ని
న్నాఁగఁగరాదు, వాసరనరాముని వీరుల కెందుఁ గాలమా.

చ. జగమను సంద్రమందు భవసంగ పరస్పర మత్సరంబునన్
బగవగ కష్టముల్ సుఖ మపారముగాఁగను ప్రాణికోటిమ
త్స్యగణము నంతకంతకును నంతము నందఁగఁ జేయజాలు తీ
క్ష్ణగతిఁ దనర్చునట్టి వెనుగాలమనందగు నిన్నుఁ గాలమా.23

చ. ఇనశశిదీపయుగ్మ మొనయించి, దివంబును రాత్రియుఁ దెరల్
పొనరిచి, నాట్యరంగముగ భూతలముం రచియించి లోకులన్
దనరఁగఁ బాత్రముల్ సలిపి, నాఁటికి నేఁటికి నంతులేని య
త్యనుపమ నాటకం బొకటి యాడఁగఁ జేసితివౌర కాలమా. 24

ఉ. ఓదము త్రవ్విపట్టు పురులొడ్డవు, మందులు లేవు, మంత్రతం
త్రాదుల నుచ్చరింప వగునచ్చెరు వెక్కడి వశ్యవిద్యసం
సాధన చేసినావొ యహహా జగమంతయు నీకు వశ్యమై
నీదయ యుంచు నెల్లపుడు నిన్ స్మరించుచునుండుఁ గా. 25

ఉ. బీజము నాటి మొక్క మొలపించి కుజంబును జేసి పుష్పవి
భ్రాజితరీతిఁ జూపి ఫలభారవినమ్ర మొనర్చి యంతలో
భూజము బీజముం గృపయ పోలఁగఁ జూడుఁడటంచు జూపు ధీ
రాజితు నైంద్రజాలికుఁ గరమ్మును బోలెద నీవు కాలమా.

చ. చనుమ యుదీచి కన్నఁ జనుఁ జక్కఁగ దక్షిణమేగు మన్న న
ట్లన చను సూర్యునంతటి దృఢప్రథితప్రభుఁ డట్టిచో మఱి
వ్వనికిఁక నీదు నాజ్ఞ గడపందగు నంతటి ప్రజ్ఞ గల్గు న
త్యనుపమశక్తియు క్షమ! శుభాశుభమాలను! ఓసి కా. 27

ఉ. దిక్కుల కెక్కుడై తనరు తేజమునందగు పూర్ణచంద్రునో
క్కొక్కదినాని కొక్కగతి నొయ్యన క్షీణత నందఁ జేసి స
మ్యక్కమనీయకాంతియుతుఁడౌ గతి క్షీణుఁ బ్రపూర్ణునట్ల
యొక్కొక్కదినాని కొక్కగతి నొయ్యనఁ జేయవె! నీవు కా.

ఉ. చీఁకటినుండియే వెలుఁగు చిత్రముగా మృతినుండి ప్రాణముల్
శోక సుఖమ్ము కష్టమున శూన్యతనుండియె పూర్ణభావ మ
స్తోకపు రూపరూపమునఁ జొప్పడఁ జేయఁగ నేర్పుగల్గు ని
న్నేకవి యింతదానవని యేర్పడఁ జెప్పఁగ నేర్చుఁ గాలమా.

చ. ఒకఘనుఁడెల్లవారుఁ దను "నొప్పెడు" రీతిఁ జరింపదంపతి
ప్రకరము హాలికవ్రజము రాణ మయూరచయంబు సంతసం
బుకనగఁ జేసెఁ గాని కజపుంజము హంసబలంబు నేఁచె లే
డొకఁడును లోకమెల్ల ముదమొందఁగ జేయఁగలాఁడు కా.

ఉ. 'కొక్కొరొకొక్కొరో'ధ్వనులకుంఠితమంజులవేదనాదముల్
చక్కని సర్వలోకోపశమనప్రదవాక్కులు గానరూప స
మ్యక్కలనాదముల్ సతముమానుగ వేకువ నెసఁగునీ
చొక్కపుఁదీఁగజాబిలులు చోద్యపు వందిజనంబు కాలమా.

ఉ. విచ్చెడు సారసమ్ములు నవీనసుగంధము వెల్లిగొల్ప సొం
పచ్చుపడంగ మందమలయానిలపోతము లోలిఁ గ్రాల శై
వెచ్చగ నండజప్రతతిపీనుల విందులు సేయఁగాఁ బ్రభా
తోచ్చదశన్ దినర్చునినునొప్పు నుతింపసతంబుఁ గాలమా.

II

ఉ. పాటిలఁజేసితీవు బహుభంగుల సంపదయున్ నిరా
ఘాటకిలావిలాసము లఖండముగా మును నాంధ్రభూమి నీ
నాఁటికి "సర్వమంగళ" మొసర్పఁగఁ బూనితి నేటికమ్మ "నా
నాఁటికిఁ దీసికట్టని" జనమ్మనుసామెతరీతిఁ గాలమా. 45

చ. కలవు ప్రశస్తశాస్త్రములు కావలెనన్న, సమస్తవస్తు ని
స్తులితము తెల్గుభూమి గుణతోయధులాంధ్రులు లాభమేమి
మాపాలనును బెద్దచేసి తమపోడిమి మాయఁగఁ జేయి జా
పువారలయిరి యోటికించు పరరాష్ట్రజనుల్ నగనేల కాలమా.

మ. తమశాస్త్రంబుల నెందఱో చదివి వైదగ్ధ్యంబును జెందఁ జి
త్తములం దెంచుక నానలేక నిజవిద్యల్ మానియాత్మీయది
వ్యమహత్త్వంబుడివోవఁగా నితరవిద్యల్ నేర్వమీకెటికిం
చుమరల్పంగదవమ్మ యాంధ్రులని వేజోహారులో కాలమా.

ఉ. కామముతీరుదాఁక నొకకాంతుఁడు వేఱొక కాంతుగూడఁగా
నేమము సేయకున్న నలినీలకచల్ చెడిపోదురంచు నీ
నీమము చేసినారలట నేర్పరు లింతకుమించు చెట్ట యిం
కేమిపడంతికిఁ గలుగు నీవు వచింపఁగదమ్మ కాలమా. 66

చ. జగమునుతింప వేదముల[illegible]తలఁ గాలముఁ బుచ్చువిప్రులన్
వగవగఁ గూటసాక్ష్యములు పల్కఁగ, నీచుల పాదసేవ సే
యఁగ స్వమతాభిమానరహితాత్ములగాఁ బొనరించితిట్టి దుం
డగములు సేయన్యాయముగునా? తగునా? పగనైనఁ గా.

శా. ఆచారంబులుమాని అగ్రజులు నిత్యాచార నిష్ఠాశుభ
శ్రీచాలంగనిరన్యు లింతకును "సీ రెండుఁ దురాచారదు
ర్ధీచాతుర్యధురీణతాస్పదము లంతే కాని మేల్గూర్పవం
చీచందంబులు కూడవం" చనఁగనీవే జంకెదో కాలమా.

మ. పశుహింసాపరులై సమూఢజనులున్ భాష్యార్థముల్ చెప్పుచున్
యశమార్జించుచునుండఁ బ్రులిపుడన్యాయానృతాపక్రియా
వశులై దుర్యశముల్ భృశమ్ముగని విప్రఖ్యాతిఁ బోకార్చిదు
ర్దశలంబ్రుంగిరి త్రిప్పఁగాఁ దరముగాదా? నీకునుఁ గాలమా.

చ. మతములఁ గూర్చి నేఁడిచట మాన్యులు మీరలుపన్యసించి మా
కుతుకము దీర్పుఁడంచు ద్విజకోటియొ కానొక మ్లేచ్ఛుఁ గోరఁగా
నతఁ "డిఁక మీకి మాకి" యనియావల నేదియు చెప్పదాని చే
నతితర మోదమందెడి ద్విజాళియిదెంతటివింత కాలమా.

మ. అకలంకాప్రతిమప్రతాప వితతుండై గండ్రగొడ్డంట రా
జకులంబుం దెగటార్చి శాత్రవశిరస్సంఘుంబు స్వర్గంబుత్రో
వకు సోపానపుఁ బజ్క్తిఁ జేసిన మహాబాహాబలప్రౌఢ వి
ప్రకులోత్తంసకుఁ డేడి? చూపఁగలవా? ప్రాడ్భాయిదుష్కాల.

